చంద్రబాబు అరెస్టుతో... జగన్‌కు పతనం ఖాయం

తీవ్రంగా ఖండిస్తున్న రజక సంఘం నాయకులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మాజీ ముఖ్యమంత్రి, టీడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ముఖ్యమంత్రి జగన్‌కు, వైసీపికి పతనం ఖాయమని... బాబు అరెస్టుపై రజక సాదికార కమిటి విజయనగరం పార్లమెంట్ కన్వీనర్ గురజాపు రాము తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ అదినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తు బుధవారం టీడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి కళావెంకటరావు ఆదేశాలు మేరకు టీడిపి యువనాయకులు కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆద్వర్యంలో 15వ రోజు ఎచ్చెర్ల మండల కేంద్రంలో ఉన్న టీడిపి కార్యాలయం వద్ద రజక, నాయిబ్రాహ్మణ సాదికార కమిటి నాయకులు రిలే నిరహరదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే అక్రమ కేసు నమోదుచేశారని మండిపడ్డారు. సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్ర ప్రజలంతా వైసీపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో రజక సాదికార కమిటి సభ్యులు, రజక సంఘాలు నాయకులు దర్మవరపు శంకరరావు,సోపేటి రామారావు, జొన్నాడ భాస్కరరావు, కందివలస త్రినాధరావు, మూసంగి రామారావు, మురపాక అప్పన్న, కొర్లాపు సూర్యనారాయణ, లక్ష్మణరావు, ప్రసాద్, రాము, అప్పారావు, భాస్కర్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు మల్లేశ్వరరావు, కృష్ణ, టీడీపి నాయులు గొర్లె లక్ష్మణరావు, కనకారావు, రమేష్, సత్తిబాబు, సంధ్య గజపతి తదితరులు బాబు అక్రమ అరెస్టుపై తీవ్రంగా ఖండించారు.

రైతులకు మెరుగైన సేవలు : ఎఫ్ఎస్‌సిఎస్ అధ్యక్షులు రమణ

విశాలాంధ్ర- రణస్థలం : గ్రామీణ ప్రాంత రైతులు సేవలో రణస్థలం రైతు సేవా సహకార సంఘం మెరుగైన సేవలు అందిస్తుందని ఎఫ్ఎస్‌సిఎస్ (సొసైటి సంఘం) అధ్యక్షులు కిల్లారి రమణ తెలిపారు. బుధవారం మండలకేంద్రం ఎఫ్ఎస్‌సిఎస్ ఆవరణలో సొసైటి సంఘం 53వ వార్షిక పరిపాలన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రణస్థలం ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ మాట్లాడుతూ రైతులు రునాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించిన రాయితీలను పొందాలన్నారు. సొసైటి రణస్థలం, లావేరు మండలలాలు 15 రెవెన్యూ గ్రామాలకు చెందిన సన్న, చిన్నకారు రైతులు, రైతు కూలీలు, చేతి వృత్తుల

వారు, మహిళా స్వయం శక్తి సంఘాలు సభ్యులు, రైతు మిత్ర, బలహీన వర్గాలకు చెందిన 5982 వివిద రకాల రైతులు సేవలు అందిస్తున్నామని తెలిపారు. విరేకాక వివిద రూపంలో డిపోజిట్లు ద్వారా 4950 మంది ఖాతాదారులకు సొసైటి సేవలు అందిస్తున్నారు. ఎఫ్ఎస్‌సిఎస్ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ మార్కండేయస్వామి మాట్లాడుతూ సంఘంలో రూ॥ 20.78 కోట్లు ఋణాలు,రూ॥ 2.54 కోట్లు డిపాజిట్లుతో మొత్తం రూ॥ 22.97 కోట్లుపైగా వ్యాపారం నిర్వహించి లాభాలు బాటలో పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఎఫ్ఎస్‌సిఎస్‌లో ఫిక్సడ్ డిపాజిట్లుపై ఇతరు బ్యాంకులు కంటే ఎక్కువ వడ్డీ అందిస్తుందని దిన్ని డిపాజిట్లు దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు టి.సీతారామ్, డైరెక్టర్స్ దన్నాన సూర్యనారాయణ, గులివిందల కన్నప్పడు, ఎఫ్ఎస్‌సిఎస్ సిబ్బంది బి.శ్రీధర్, పి.సూర్యనారాయణ, పి శ్రీనివాసరావు, నాయకులు సూర్యనారాయణ, రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నిరసన

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ఖండిస్తూ జలుమూరు నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి నరసన్నపేట పట్టణం, కరూర్ వైశ్య బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన శిబిరం వద్ద దీక్షలు చేపట్టారు. ఈదీక్ష శిబిరంలో నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి, జలుమూరు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు యువత సభ్యులు, పార్టీ అను బంధ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పార్టీ సానుభూతి సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానలు పెద్ద ఎత్తున దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

నారా కుటుంబాన్ని కలిసిన గౌతు శిరీష

విశాలాంధ్ర -వ లాన : చంద్రబాబు అక్రమ కేసులు పెట్టిన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గౌతు శిరీష నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలను కలిసారు, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. భువనేశ్వరి, బ్రాహ్మణిల చాలా ధైర్యంగా ఉన్నారని, ప్రజల నమ్మకం, అభివృద్ధి చంద్రబాబు నిరపరాధిగా బయటకు వస్తారని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని జోష్యం చెప్పారు. వైసిపి నాయకులు అక్రమాల్లో కూరుకు పోయి ఉన్నారని ఎన్నాళ్ళు జైల్లో ఉంటారో వారే ఆలోచనకే వదిలేస్తున్నాం అని పేర్కొన్నారు. కార్యకర్తలు ధైర్యంగా సైకోలతో పోరాడాలని అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసు పెడితే కలిసికట్టుగా ప్రతిఘటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన బాబుతో నేను సంతకాల సేకరణలో సంతకం చేసి తన సంఘీభావాన్ని తెలియజేశారు.

బలవర్ధక ఆహారంతో సమస్యలు తలేత్తవ్ : ఐసీడీఎస్ పీఓ శార్వాణి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: బలవర్ధక ఆహారం తీసుకోవడం ద్వారా గర్భిణీలలో రక్తహీనత సమస్యలు తలెత్తవని ఐసీడీఎస్ కాశీబుగ్గ ప్రాజెక్టు పిఓ డి. శార్వాణి అన్నారు. బుధవారం వెంకటాపురం సెక్టార్ లో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. వెంకటాపురం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ అంజలి గర్భిణీలకు రక్తపరీక్షలు చేసారు. ప్రసవం ప్రభుత్వ వైద్యశాలలోనే చేసుకోవాలని, ప్రసవ సమయానికి 11 యూనిట్ల రక్తం ఉండే విధంగా ఆహారం తీసుకోవాలని డాక్టర్ అంజలి సూచించారు. గర్భిణీలు తీసుకోవలసిన ఆహారంను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పిఓ శార్వాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ద్వారా బలవర్ధక ఆహారం అందిస్తున్నామని అన్నారు. గుడ్డు, పాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. వాటితో పాటు ఆహారంలో ఆకుకూరలు, కాయగూరలు, చేప, మాంసం, పండ్లు ఉండే విధంగా తీసుకోవాలని అన్నారు. మీతో పాటు మీ బిడ్డకు ఆహారం తీసుకుంటున్నామని ప్రతి గర్భిణీ గుర్తించాలి అన్నారు. రక్తహీనత లేకుండా వైద్యులు సూచించే మందులు క్రమం తప్పకుండా వాడితే పండంటి బిడ్డలకు జన్మనిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ గంగమ్మ, మహిళ పోలీస్ టి. శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా రైతు సంఘాలకు రుణాలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పంచ సూత్రాలు పాటిస్తూ ఏ గ్రేడ్‌లో ఉన్న గ్రామ సంఘాలలో మహిళా రైతు సంఘాలు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగ వలసిన అవసరం లేదని, గ్రామ సంఘం కార్యాలయంలోనే డాక్యుమెంటేషన్ పూర్తి చేసి, రుణాలు మంజూరు చేస్తామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం రామచంద్రాపురం పంచాయితీ పొన్నంపేట గ్రామ సంఘం కార్యాలయంలో రైతు సంఘాల మహిళలతో మాట్లాడారు. ఆరు నెలలు పూర్తి చేసుకున్న రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు గ్రామ సంఘం కార్యాలయంలోనే డాక్యుమెంటేషన్ పూర్తి చేసి ,అక్కడ క్కడే ఒక్కో సంఘానికి లక్ష రూపాయలు చొప్పున ఐదు సంఘాలకు ఐదు లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేశారు. అర్హతగల మహిళా సంఘాలకు వారి పొదుపు ఖాతా నుంచి సభ్యుల అవసరము మేరకు పొదుపు అప్పులు మంజూరు చేస్తూ అర్హత గల స్వయం శక్తి సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం రుణాలు మంజూరు చేశారు. ఈ విధంగా ఫీల్డ్ లో గ్రామ సంఘం కార్యాలయానికి స్వయంగా బ్యాంకు మేనేజర్ సిబ్బంది వచ్చి మహిళా సంఘాలకు సర్వీస్ అందించడం శుభ పరిణామం. ఈవిధంగా గ్రామాలలో వెరిఫై చేసి రుణాలు మంజూరు చేయడం వల్ల రైతు కూలి పనులకు వెళ్లేవారు వేతనం నష్టపోకుండా మరియు సభ్యులకు ఆటో ప్రయాణ ఖర్చులు లేకుండా, అర్హులందరికీ రుణాల మంజూరు చేయడం వల్ల ప్రతినెల గడువు దాటకుండా, బకాయి లేకుండా బ్యాంకు రుణాలు చెల్లించడానికి అవకాశం ఉంటుంది. గ్రామ సంఘం మహిళలతోపాటు వివోఏ గాయత్రి శాతశాతం రీపేమెంట్‌కు కృషి చేస్తామన్నారు.

విద్యుత్ భారాలు ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు చేపడతాం

వామపక్ష నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-గార: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ భారాలు ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ. శ్రీరామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు హెచ్చరించారు. విద్యుత్ భారాలకు నిరసనగా బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్షాలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ అధిక ధరలు, అదనపు భారాలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ భారాలు వేయడం తగదని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుండి విద్యుత్ ఛార్జీల పెంపు, స్లాబులు మార్చి భారాలు మోపడం, ట్రూ అప్ చార్జీలు, ఇంధన సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్సిడ్ చార్జీలు, విద్యుత్ సుంకం పెంచడం, సర్దుబాటు ఛార్జీల పేర్లతో రెట్టింపు భారాన్ని ప్రజలపై వేశారని అన్నారు. బిల్లులు చెల్లించలేక ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, పరిశ్రమలు మూతపడుతున్నాయని, ఉపాధి దెబ్బతింటోందని తెలిపారు. ప్రతినెలా జమా ఖర్చులపై విచారణ లేకుండానే యూనిట్ కు అదనంగా రూ. 0.40 పైసలు చొప్పున సర్దుబాటు చార్జీలు వసూలు చేయడం దారుణమని పేర్కొన్నారు. వడ్డీ పేరుతో మరో రూ. 1500 కోట్లు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు విద్యుత్ శాఖ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విధిస్తున్న సర్దుబాటు చార్జీల భారాలను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీచేస్తున్నదని అన్నారు. విద్యుత్ బిల్లులు తగ్గించాలని, ట్రూ అప్, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, గతంలో వాడుకున్న కరెంటుకు తదుపరి భారం వేసే విధానాన్ని రద్దు చేయాలని. స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని, ఎస్సీ, ఎస్టీ, వృత్తిదారులకు ఎక్కడ నివసిస్తున్నా 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ రాయితీని అందించాలని, 200 యూనిట్లు లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్ అందించాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 ను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ ధర్నాలో సీపీఐ సీనియర్ నాయకులు చిక్కాల గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ, డోల శంకరావు, మొజ్జాడ యుగంధర్, జిల్లా సమితి సభ్యులు అనపాన షణ్ముఖరావు, కొమర భాస్కరరావు, నిమ్మాడ కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ, పార్టీ

సభ్యులు అప్పారావు, ఉప్పాడ సూర్యనారాయణ, తవుడు, సిపియం నాయకులు బి క్రిష్ణమూర్తి, కె మోహనరావు, పి ప్రసాదరావు,కె సూరయ్య, లక్ష్మీ, శ్రీదేవీ, నందోడు, ఎం గోవర్ధన్ రావు, డి పార్వతీశం, ప్రకాష్, సిపిఐ నాయకులు సి హెచ్ గోవిందరావు, ఏ షణ్ముఖ ఎం కృష్ణమూర్తి, సిహెచ్ వెంకటరమణ, యుగంధర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన డ్రైవరుపై పోలీసుల దాష్టీకం..!

విశాలాంధ్ర-పలాస : బ్రతుకు తెరువు కోసం ట్రాక్టర్ డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్న గిరిజనుడుపై కాశీబుగ్గ సి.ఐ శంకరరావు, ఎస్.ఐ షేక్ ఖాధర్ భాషాలు తమ దాష్టీకాన్ని ప్రదర్శించారు. బుధవారం పలాస తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం ముందు గోతులు పూడ్చేందుకు క్రషర్ బూడిదను వేసే ఏర్పాట్లు చేశారు. ఈక్రమంలో ట్రాక్టర్‌పై తీసుకొచ్చిన రాతి పొడిని టీడీపీ నాయకులు వేస్తుండగా కాశీబుగ్గ పోలీసులు దీనిని అడ్డుకున్నారు. తాము కేవలం గోతులు మాత్రమే కప్పుతున్నామని, రహదారులు వేయడం లేదని టీడీపీ నాయకులు పోలీసులకు వివరించారు. అయితే వారు చెప్పింది వినకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ దీనిని అడ్డుకున్నారు. ట్రాక్టర్ డ్రైవరు లోత్తూరుకు చెందిన గిరిజనుడు సవర వల్లభరావు ట్రాక్టర్‌తో రాతిపొడిని వేయడానికి ప్రయత్నిస్తుండగా సి.ఐ శంకరరావు, ఆయనను అడ్డుకొని చెంపపై కొట్టడంతో అక్కడున్నవారంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ట్రాక్టర్‌తో పాటు డ్రైవరును పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై స్పందించిన టీడీపీ నాయకులు పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఆందోళన చేసేందుకు ఉపక్రమించారు. వారిని పోలీసులు అడ్డుకొని ఈ సమస్య జఠిలం చేయొద్దని సూచించారు. తాము చేసిన తప్పు ఏమిటని టీడీపీ నాయకులు ప్రశ్నించడంతో పోలీసుల నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. వైకాపా నాయకులు చెప్పడంతో రోడ్డుపై గుంతలు కప్పకుండా పోలీసులే నేరుగా అడ్డుకోవడం విచారకరమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. పోలీసు స్టేషన్‌కు చేరుకున్న టీడీపీ నాయకులను ముందస్తు నోటీసులపై సంతకాలు చేయాలని, పోలీసులు ఒత్తిడి చేయడంతో వారు నిరాకరించడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి పోలీసులకు నెలకొంది. ఇదిలా ఉండగా గిరిజనుడైన సవర వల్లభరావుపై సి.ఐ స్థాయి అధికారి చేయి చేసుకున్న సంఘటన సామాజిక మాధ్యమంలో దావానంలా రాష్ట్రమంతా వ్యాపించడంతో గిరిజన సంఘాలు ఆందోళన బాట పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. గిరిజన డ్రైవరుపై పోలీసులు దాడి చేయడం అమానుషమని గిరిజన సంఘం నాయకులు సవర రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా రాతి బూడిదను తీసుకొచ్చిన ట్రాక్టర్ పలాసకు చెందిన వైసీపీ నాయకుడుది కావడంతో తక్షణమే పోలీసులు విడిచి పెట్టడం కొసమెరుపు. కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌కు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావు, రాష్ట్ర బి.సి సెల్ ఉపాధ్యక్షులు లొడగల కామేష్‌యాదవ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి క్రిష్ణారావు, కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, పట్టణాధ్యక్షులు బడ్డ నాగరాజు, కార్యదర్శి సప్ప నవీన్, వాణిజ్య విభాగపు రాష్ట్ర నాయకులు మల్లా శ్రీనివాస్, టి.గంగారాంతో పాటు టీడీపీ నాయకులు చేరుకొని డ్రైవర్ వల్లభరావుకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గోతుల రహదారిపై కనీసం గుంతలు కప్ప లేకపోతున్నారని, టీడీపీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటే అధికార పార్టీ నాయకుల చొరవతో అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు పేర్కొనడం హాస్యస్పదంగా ఉందని డ్రైవరుపై దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

రూ.60 వేలకు వినాయకుడి లడ్డు వేలం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస కాశీబుగ్గ రియల్ ఎస్టేట్ వ్యాపారుల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయకుని ఉత్సవాలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా వినాయకుని లడ్డు వేలం వేయగా 60వేల రూపాయలకు రియల్ ఎస్టేట్ వ్యాపారి కొర్ల వెంకట్, భూములు కొలిచే టేపును బిరాట వల్లభరావు 80వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నంబాళ్ల కోదండరామయ్య, పూలదాసుల శ్రీనివాసరావు, లొడగల మోహన రావు, పేరాడ షన్ముఖరావు, డోకి గోపి, సీలం నాగరాజు, రంది పాపారావు, ఇప్పిలి రాజు, కొర్ల

బీసీ కులగణనకు అసెంబ్లీలో బిల్లు

- సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం

- కళింగ, కాపు, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్‌లు హర్షం

విశాలాంధ్ర-అరసవల్లి: రాష్ట్రంలో కుల గణన లెక్కింపు జరగాలని 139 కులాల్లో జనాభా వివరాల కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక చంద్రమహాల్ ఎదురుగా ఉన్న వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ డీపీ దేవ్ ల ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 139 కులాలు ఉన్నాయని, ఈ కులాలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారన్నారు. బీసీ కులగణన జరిపించేందుకు బీసీలు ఎంత మంది ఉన్నారన్న దానిపై 5గురు ఐఏఎస్ అధికారులతో అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారని, దీనిపై అసెంబ్లీలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వంద సంవత్సరాలు అయినప్పటికీ ఏ ముఖ్యమంత్రి చేయని బీసీ కులగణనను దేశచరిత్రలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వంలో బీసీలకు చాలా అన్యాయం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన నాటి నుంచి బీసీలు అనే వారు ఉన్నారని, వీరు రాష్ట్రానికి వెన్నెముకని గుర్తించారని అన్నారు. ఈ కుల గణన ద్వారా తామాషా పద్ధతిలో చదువు, ఉద్యోగాల్లో ఇతర సంక్షేమ పథకాలలో లబ్దిపొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి సహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమాలు చేపట్టి దేశంలో జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శప్రియులుగా నిలిచారన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై బీసీలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బీసీలంతా ఏకమై వైసీపీని 175 స్థానాల్లో గెలిపించి సీఎంకు కానుకగా ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకలు అప్పన్న తదితరులు ఉన్నారు.

ఆర్ అండ్ ఆర్ పనులను జేసీ పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్వాసితులకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిర్మాణాలకు సంబంధించి స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ కుమార్ పరిశీలించారు. అనంతరం కోటపాడు, హనుమంతు నాయుడు పేట రెవెన్యూ గ్రూపుల్లో కల భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు టెక్కలి సబ్ కలెక్టర్ నురూల్ కుమార్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఈ-క్రాప్ నమోదులు పక్కాగా నిర్వహించాలి

- జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ఆర్ వి వి ప్రసాద్

విశాలాంధ్ర-కవిటి: రైతు భరోసా కేంద్రం పరిధిలో చేపట్టే పంట నమోదు వివరాలు పక్కాగా చేపట్టాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్‌వివిప్రసాద్ క్షేత్రస్థాయి సిబ్బంది సూచించారు. ఈమేరకు బుధవారం మండలంలోని చండిపుట్టుగ, బైరిపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో పంట నమోదు (ఈ క్రాప్) చేసిన పంట వివరాలను పరిశీలించారు. ఉద్యానవన రైతులు పంట నమోదును తప్పనిసరిగా చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని రైతులు నిత్యం సంప్రదించి వారి సూచనలు, సలహాలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారిని పి మాధవి లత, చండిపుట్టుగ రైతు భరోసా కేంద్రం సిబ్బంది వివిఏ గణపతి, ఎంపీ ఈవో విష్ణురైతులు నారాయణ, కాశీబాబు, జ్ఞానమ్మ, ప్రశాంతి లక్ష్మి,నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రావిపాడులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-జలుమూరు : గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో గొల్లంగి సత్యనారాయణ ఆధ్వర్యంలో జలుమూరు మండలము రావిపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండలంరావిపాడు పంచాయతీ పరిధిలోని రావిపాడు, ఏనేటికొత్తూరు, తిలారు రైల్వే స్టేషన్, యాళ్లపేట, ఇమ్మిడిశెట్టిపేటతో పాటు రామినాయుడు పేట, స్టేషన్ పరిసర గ్రామాల ప్రజలు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

జామియా మసీద్ అభివృద్ధికి చర్యలు : కమిషనర్ ఓబులేసు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెరిటేజ్ వాక్ ప్రత్యేక ర్యాలీ జామియా మసీద్‌వద్ద ముగిసింది. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ అందరితో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ మీద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జామియా మసీద్ అధ్యక్షులు మహిబుల్లాఖాన్, ఉపాధ్యక్షులు సరఫరాజ్, కార్యదర్శి అక్బర్ బాషా, కోశాధికారి ఉస్మాన్, సయ్యద్ షఫీ, మెహతాబ్ ఖాన్, సుకుర్ ఖాన్, సలీం ఖాన్, మీరు సాధికుల్లా, బహుదూర్ జానీ, జిల్లా వాక్ఫ ఇన్స్పెక్టర్ సాదిక్, రియాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. వీరు మసీదు యొక్క విశిష్టత వివరించారు. కార్యక్రమంలో నగరపాలకు సంస్థ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద మసీదు జామియా మసీద్ అని ఈ మసీదు అభివృద్ధికి పర్యాటక శాఖతో పాటు నగరపాలక సంస్థ నుండి కూడా అన్నివిధాలా అభివృద్ధికి కృషి చేయడానికి తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు గీతా శ్రీకాంత్, యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, సెట్ శ్రీ సి.ఇ.ఓ ప్రసాద రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్, జిల్లా ఉపాధి కల్పనాధికారి సుధా, ఇంటెక్ కన్వీనర్ రాధా ప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ సూర్య చంద్ర, వయోజన విద్యా ఉప సంచాలకులు ఎం వెంకటరమణ, నటుకుల మోహన్, సహాయ పర్యాటక అధికారి రమేష్, మహిళా కళాశాల పి.డి అదపా మోహన్ రాజు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

జీపీఎస్ జీవోలు దగ్ధం

విశాలాంధ్ర-కొత్తూరు : ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన జీపీఎస్ పెన్షన్ జీవో కాపీలను బుధవారం .ఇక్కడ మెట్టూరు కూడలిలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు దగ్ధం చేశారు జీపీఎస్ పెన్షన్ విధానం తమకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని వారన్నారు. ప్రతిపక్షంలో నున్నపుడు తమకు ఇస్తామన్న పాత పెన్షన్ అమలుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని.సంఘ నాయుకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూ. టి ఎఫ్ రాష్ట్ర కౌన్సెల్ మెంబర్ దండు ప్రకాశ్ మండల శాఖ అధ్యక్షులు కే.విజయ కుమార్ యూ.టి.ఎఫ్ నాయుకులు ఆర్.ఆర్ కొండల రావు దినేష్ తదితర.లు పాల్గొన్నారు.

కాస్మెటిక్ చార్జీలు అందించాలి

- బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేంద్ర చక్రవర్తి

విశాలాంధ్ర-టెక్కలి: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడాలో భాగంగా టెక్కలిలో ఎస్సీ బాలుర వసతి గృహాలనీ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేంద్ర చక్రవర్తి బుధవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి గవర్నమెంట్ మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని తెలుసుకొని, విద్యార్థుల హక్కులు, విధులపై అవగాహన కల్పించారు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు కల్పించడం లేదని తాగడానికి మంచినీళ్లు సదుపాయం, ఏదైనా అనారోగ్యం పాలైతే అందుబాటులో మెడిసిన్స్ లేవని అదేవిధంగా గతంలో ఇచ్చిన కాస్మోటిక్స్ చార్జీలు ఇవ్వట్లేదని విద్యార్థులు తెలియజేశారు. ప్రభుత్వ ఆర్భాటాలకి మాత్రమే మెనూ పేరుతో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు కనిపిస్తున్నావే తప్ప, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించడం లేదని, దీనిపైన తక్షణమే డిస్ప్లే చేసిన మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా అధికారులు ఆలోచన చేయాలని, గతంలో ఇచ్చిన కాస్మోటిక్స్ ఇప్పుడు విద్యార్థులకు ప్రతినెలా అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, టెక్కలి మండల ప్రధాన కార్యదర్శి శాసన పూరి శ్రీను, శ్యామ్, రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చర్ల నియోజకవర్గ రణస్థలం పంచాయతీలో ఇటీవల స్వర్గస్తులైన కోంద్రి నర్సయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 50 కేజీల రైస్ అందించి వారికి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఛాంబర్ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు లు అందించారు. ఈయనతోపాటు ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, వార్డు మెంబర్ అప్పారావు, సీతారాం, కొంద్రు గొల్ల కుటుంబ సభ్యులు పెద్దలు యువత యువత మహిళలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక...

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు కారణంగా రాజకీయ వర్గాల్లో ఉత్సాహం పెరుగుతుంది. ఈ కారణాలతో ఉన్న పార్టీల్లో నాయకులతో వదలక లేక ఎదురు పార్టీ వైపు తుంగ చూస్తున్నారు. ఎన్నికల సమీపిస్తున్న కొద్దీ పార్టీల్లో వేడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో అనేకమంది పార్టీలు మారుతున్నారు. తాజాగా పొందూరు మండలం రాపాక గ్రామం వైసీపీకి చెందిన కొందరు టిడిపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సమక్షంలో శ్రీకాకుళం తన ఇంటి వద్ద బుధవారం పసుపు కప్పుకున్నారు. వీరిలో కింతలి ప్రసాదరావు పంచాయతీ వార్డు మెంబర్ కూడా ఉన్నారు. గ్రామానికి చెందిన కింతలి గంగారం కింతలి ప్రసాదరావు తాటిపూడి నారాయణరావు తాటిపూడి ప్రసాదరావు తాటిపూడి సత్యం తాపాటి నాగరాజు చింతల వీరభద్రరావు సంచాన భద్రయ్య బిక్కవోలు హరి బిక్కవోలు అప్పడు ఖండాపు ప్రసాదరావు సిల్లా భాస్కరరావు తాటిపూడి మల్లేశు తాటిపూడి ఆనందరావు తాటిపూడి సూర్యనారాయణ తాటిపూడి అప్పన్న బిక్కవోలు దుర్గారావు ఉన్నారు. వీరందరూ ఆ గ్రామానికి చెందిన కొంచాడ మనోహర్ కొంచాడ సన్యాసిరావు కండాపు శ్రీనివాసరావు రాపాక బుజ్జి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. మండలంలోని అతిపెద్ద ఆదాయం ఉన్న పంచాయతీ రాపాక. ఆ గ్రామం నుంచి సుమారు 60 కుటుంబాలు పసుపు కండువాలు వేసుకోవడంతో వైసీపీలో నిరాశ నెలకొంది. దీంతో టీడీపీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది.

శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలలో ఘనంగా అన్నదానం

విశాలాంధ్ర-హిరమండలం: వినాయక చవితి నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్ర హిర మండలం పెద్ద కోరాడ లోని శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాలలో సుమారుగా 1000 మంది భక్తులు కు భారీగా అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ రెడ్డి గోపాల్ రావు, ఏవో గొర్లె సురేష్‌లు తెలిపారు. ప్రతీ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడం అన్న దాన కార్యక్రమం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఇక్కడ ప్రజలకు, భక్తులకు ఘనంగా ఈ అన్న దాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వంశధార కుడి కాలువ పెద్దకోరాడ రేవు వద్ద వినాయకున్ని బుధవారం సాయింత్రం నిమజ్జనం చేశామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధరలకు అణుగుణంగా జీతభత్యాలు పెంచండి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గత 16 సంవత్సరాల కాలంగా ఉపాధిహామీ పథకంలో పనులుచేస్తూన్నమని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు జీతభత్యాలు పెంచాలని కోరుతున్నారు. తక్కువ జీతాలతో ఇబ్బందులు పడుతూన్నమని, ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నామని తెలియజేస్తూ వారు బుధవారం ఎపివో రవికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై క్షేత్రసహాయకుడు లొడగల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు జీతాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, మా ఈసమస్యను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకుని వెళ్లి మా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వారు విన్నవించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-పలాస : దశాబ్దాల తమ కలను సాకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిత్రపటానికి బుధవారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఒప్పంద అధ్యాపకులు క్షీరాభిషేకంచేసి తమ కృతజ్ఞతలను తెలిపారు. అసెంబ్లీలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యం లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ వరం ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, సీనియర్ అధ్యాపకులు పి.చిరంజీవులు, ఒప్పంద అధ్యాపకులు పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్ట్‌పై ఇంటింటికి టీడీపీ

విశాలాంధ్ర-సోంపేట : చంద్రబాబును అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేశారని వైఎస్ జగన్ ప్రభుత్వం టీడీపీ పట్ల ఆరాచకంగా వ్యవహరిస్తుందని అందరికీ తెలిసేలా ఇంటింటికి వెళ్లి టీడీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించాయి. సోంపేట పట్టణంలో బుధవారం అనేక కుటుంబాల వద్దకు వెళ్లి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి సూరాడ చంద్రమోహన్, మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బీన ఆనందరావు, రెల్ల శ్రీను, నాగరాజు, దూసి మధు, బెల్లాన శ్రీకాంత్, మద్దు రవి, బీన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణంలో వినాయక మండపానికి వెళ్లి వినాయకుడికి నిరసన ప్రతులను అందజేశారు.

జిపిఎస్ జీఓ ప్రతులు దగ్ధం

విశాలాంధ్ర-సోంపేట : ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో జిపిఎస్ బిల్లును ఆమోదించడం పట్ల నిరసిస్తూ పలువురు ఉపాధ్యాయులు బుధవారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద జిపిఎస్ జీఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లండ బాబూరావు, గార రాజేష్, సూరి కిరణ్, మర్ల ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవకుడికి ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం శ్రీజగన్నాధపురం గ్రామ పంచాయతీకి గ్రామ పెద్దగా, సర్పంచ్‌గా రాజకీయాలకు అతీతంగా మకుటంలేని మహరాజుగా 35 సంవత్సరాలు సుదీర్ఘ తన రాజకీయ జీవితంను ప్రజలకు అంకితం చేసి ప్రజలు సేవలు అందించిన మహోన్నత మైన వ్యక్తి మాజీ సర్పంచ్ యండ బాస్కరరావు దంపతులకు బుధవారం ఆ పంచాయతీ ప్రజలతో కలిసి ఎంపీటీసీ సింగూరు కళ్యాణి వాసులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బాస్కరరావు చేసిన సేవలను గ్రామస్థులు, పెద్దలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి గజమాతలో సత్కరించి దశ్సాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్నపూర్ణ బాస్కరరావు, ఉపాధ్యాయుడు వై. శాంతారావు, ఎస్. త్రినాధరావు, యువకులు వై. మురళి, పి. పాపారావు, ఎం. తులసిరావు, బి. దాలినాయుడు, వార్డు మెంబర్లు వై. నారాయణ, వి. కృష్ణారావు, గుంట సోమేశ్వరరావు, తదితరులు ఘనంగా సన్మానించారు.

మేరా మాటీ.. మేరా దేశ్.. ద్వారా మట్టి సేకరణ

విశాలాంధ్ర-మెళియాపుట్టి : దేశరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను గౌరవించు కునేందుకు ప్రధాని మోదీ ఇటీవల ప్రకటించిన 'మేరా మాటీ.. మేరా దేశ్ కార్యక్రమం ద్వారా మట్టి సేకరణ కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ చంద్రకుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం నాడు ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య వేడుకల ముగింపును పురస్కరించుకొని దేశంలోని 7500 గ్రామాల నుంచి ప్రత్యేక పాత్రలలో మట్టిని సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది, కార్యదర్శులు అంతా కలిసి మట్టి, తదితర వాటిని ప్రతి ఇంటిఇంటికి వెళ్లి సేకరించాలన్నారు. కర్తవ్య పథ్ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకను భారీగా ఢిల్లీలో నిర్వహించనున్న సందర్భంగా దేశంలోని 7500 గ్రామాల నుంచి తీసుకొచ్చిన మట్టి, మొక్కలతో అమృత వాటికను నిర్మిస్తారని, ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోకి వైద్యాఆరోగ్యశాఖ సిబ్బంది వచ్చేటప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవోతో పాటు ఏపీఓ రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి తదితరులున్నారు.

పోషకాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

విశాలాంధ్ర-సోంపేట : ప్రతి ఒక్కరు విధిగా పోషకాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణం జరుగు తుందని సోంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిహెచ్.ఇందిర, ఎంపీడీఓ బి.వెంకటరమణ పేర్కొన్నారు. సోంపేటలో బుధవారం సోంపేట ఐసిడిఎస్ పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల అధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ పోషకాహార మాసోత్సవాలను ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ముఖ్యంగా చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు మంచి పోషకాహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేస్తున్న కృషి ఎనలేనిదని అన్నారు. ఇంత పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సరఫరా చేస్తున్న విషయం గుర్తు చేశారు. ఆయా లబ్దిదారులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని సిబ్బందిని కోరారు. సిబ్బంది విధుల్లో అలసత్వం వహించకుండా ప్రజారోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ, పలువురు వార్డు మెంబర్లు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-పలాస: గుంటూరులో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ క్రీడా పోటీల్లో పలాస డాక్టర్ వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐలో మొదటి సంవత్సరం ఎలక్ట్రిషియన్ చదువుతున్న విద్యార్థిని అడప యామిని తన ప్రతిభను చాటారు. 10 వేల మీటర్లు, 5వేల మీటర్లు, 3వేల మీటర్లు పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం, అలాగే రిలే పరుగు పోటీల్లో 3వ స్థానం సంపాధించి జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికైనట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహార్ తెలిపారు. అక్టోబరు 15 నుంచి 17వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని అకాంక్షించారు. ప్రతిభ కనబర్చిని యామిని బుధవారం ఐటిఐ కళాశాల ఆవరణలో సిబ్బంది రవి, శ్రీదేవి, వాసు, దామోదర్, కిశోర్, చౌదరి, దిలీప్, యొహన్, తిరుపతిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యామిని మరెన్ని విజయాలు సాధించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. యామిని తల్లి శకుంతల గృహిని కాగా తండ్రి అడప కూర్మారావు తాపీ మేస్త్రీగా పని చేస్తున్నారు. యామిని కొణతల రామారావు వద్ద శిక్షణ పొందుతున్నారు.

15వ రోజుకు చేరుకున్న టీడీపీ నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పలాస : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అరెస్టుకు నిరసనగా పలాసలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 15వ రోజుకు చేరుకుంది. పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొనడంతో వారికి మాజీ ఎమ్మెల్యే శివాజీ, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి వజ్జ బాబూరావులు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్, ఎ.జయరాజ్, జి.నరేష్, రట్టి లింగరాజు, చంద్రశేఖర్, భాస్కరరావు, మురళీ, చౌదరి, తేజ, వెంకటేష్, బాబూరావు, ఈశ్వరరావు, దేవేంద్ర, ఝున్సీ, చంద్రమౌళి, నరేష్, శివాజీ, అనంతమూర్తి, మురళీ, దుర్యోదన, బి.ఈశ్వరరావు, హరిశ్చంద్ర, వైకుంఠరావు, కూర్మారావు, గేదెల బాబూరావు, పైల సూర్యనారాయణ, నగేష్‌లు పాల్గొన్నారు. దీక్షకు జనసేన నాయకులు మజ్జి భాస్కరరావు, గోపాల్, వాసు, తారకేశ్వరరావు, పైల నాగార్జున, కె.మాధవరావు, కె.రాజేశ్వరి, అరుణకుమారిలు సంఘీభావం తెలిపారు.

గిరిజనుల ఆర్‌వోఎఫ్‌ఆర్ భూములకు రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర-పలాస: మండలం రామక్రిష్ణాపురం రెవిన్యూ పరిధి సర్వే నెం.148ఎ మెండు అటవీ భూములకు అనుకొని జాతీయ రహదారి ప్రక్కనున్న 38 ఎకరాల రిజర్వు ఫారెస్టు భూములకు రక్షణ కల్పించాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. బుధవారం గిరిజన భూములను రక్షించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందస మండలం రామరాయి, కొయ్యదూరు, గొపుటూరు, గెడ్డవీధి నాలుగు గ్రామాల గిరిజనులకు 38 ఎకరాలు గతంలో పట్టాలు మంజూరు చేశారని, అయితే ఆ భూములను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమ్మేందుకు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెం.148లో నకిలీ పట్టాలతో కొంతమంది బ్యాంకులో రుణాలు కూడా పొందారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి రైతుల అనుభవంలో ఉండే వారికి పట్టాలివ్వాలని, పోజిషన్‌లో లేని వారి పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సవర కామయ్య, సవర తేజ, క్రిష్ణ, నందు, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

జేబుదొంగ కంటే జగన్‌తోనే ప్రమాదం

మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు హరివరప్రసాద్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జేబుదొంగకంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రమాధమని, జేబుదొంగ కేవలం జేబులు మాత్రమే కాళీ చేస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జేబులతో పాటు రాష్ట్రంలో సహజ సంపద కూడా కొల్లగొట్టి భవిష్యత్ తరాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం కార్యాలయం వద్ద బుధవారం టెక్కలి నియోజకవర్గ మత్స్యకారులతో కలిసి చేపట్టిన బాబుకు తోడుగా ఒక నియంత్రపై పోరాటానికి మేము సైతం అంటూ సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రంగాలు కుదేలవుతుంటే ఆధారాలు లేని స్కాంల పేరుతో సీఎం జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఆరాచక పాలన సాగుతోందన్నారు. జగన్ నిరంకుశ పాలనను ప్రజలు గమనిస్తున్నారని. 2024 ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి ప్రజలే ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ, టెక్కలి మండల పార్టీఅధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టెక్కలి మండల మహిళ అధ్యక్షురాలు మెండ దామయంతి, టీడీపీ నాయకులు సంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మోడి రామచంద్రరావు, టెక్కలి నియోజకవర్గ మత్స్యకార సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమి అయినా ఆక్రమిస్తే ఊరుకోం : తల్లిపేట గ్రామస్తులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం తర్లిపేట పంచాయతీ పరిధిలోగల జాతీయ రహదారికి అనుకొని ఉన్న సర్వేనెంబర్ 92-2బిలో 16 సెంట్లు స్థలాన్ని ఎవరు అక్రమణను పాల్పడిన సహించేది లేదని ఆపంచాయతీ సర్పంచ్ వాడరేవు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్లు బెవర ఆనందరావు, అంగ గున్నయ్యలు తోపాటు పలువురు అన్నారు. బుధవారం ఆ స్థలాన్ని ఆక్రమించు కొనేందుకు మబుగాం గ్రామానికి చెందిన దోమ అప్పారావు వచ్చి స్థలాన్ని పరిశీలిస్తుండగా సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటినా స్థలం వద్దకు చేరుకున్నారు. అయితే ఆ ఎగువ తనకు కొంత పల్లం భూమి ఉందని, అక్కడకు వెళ్ళేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టుకుందామని ప్రభుత్వ స్థలం చూస్తున్నానని ఎవరు ఆవుతారో చూస్తానని అప్పారావు భీష్మించాడు. అయితే సర్పంచ్, మాజీ సర్పంచ్లు, గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత రైతులు పండించుకొనే కాయగూరలు నిర్వచేసుకొనేందుకు ఇక్కడ కోల్డ్ స్టోరేజ్, హెూల్సేల్ మార్కెట్ యార్డు నిర్మాణంకోసం ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించటం జరగిందని, ఇది ఏ ఒక్కరి చోత్తో కాదని ప్రజల సౌలభ్యం కోసం అన్ని వర్గాల వారు కలికట్టుగా కృషిచేస్తున్న కార్యక్రమమని, ఇందులో ఎవరు వేలు పెట్టినా ఊరుకొనేంది లేదని వారంతా మత్తకంఘంతో హెచ్చరించారు. పార్టీ ఏదైనా, రాజకీయాలు ఎలా ఉన్న అందరికి ఉపయోగపడేవిధంగా ఈ స్థలంలో మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టేందుకే ఆ స్థలాన్ని కాపాడు కుంటూ వస్తున్నామని వారు స్పష్టం చేశారు.

రూ.లక్షన్నర పలికిన గణేష్ లడ్డు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో శ్రీవాసవి కన్యకావరమేశ్వరి ఆలయం ఆవరణలో నిర్వహించిన శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం పట్టణ వైశ్యసంఘం ఆధ్వర్యంలో గణేష్ లడ్డు వేలం నిర్వహించారు. గణేష్ లడ్డును సోంపేటలో చిన్న కోమటివీధికి వూనా తులసి లక్షన్నర రూపాయలకు వేలంపాటలో లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డును ఊరేగించారు. ప్రతిఏటా పెద్దమొత్తంలో లడ్డు వేలం జరగడం విశేషం.

దసరా ఉత్సవాలకు శుభరాట

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీస్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వాహణకు బుధవారం శుభరాట వేసారు. అమ్మవారికి ఉదయం సింధూర మర్ధనం, పంచామృతాభిషేకాలు కుంకుమార్చనల అనంతరం వేద పండితులు సన్యాసిపాఢి ఆధ్వర్యంలో శుభరాట స్థాపన జరిపారు. అక్టోబర్ 15 నుండి 23 వరకూ ఘనంగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు చాలా కీలకమైనవని డి.ఈ.ఓ కె. వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం సిబ్బంది కొరను తెలిపారు. పాఠశాలలో 1383మంది విద్యార్థులకు 55 మంది అధ్యాపకులు ఉండాల్సిన స్థానంలో 34మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తుండటంతో ఒత్తిడి అధికంగా ఉంటుందని తెలిపారు. ఆరుగురు నాన్ టీచింగ్ స్టాఫ్‌కు గాను ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్న విషయాన్ని డి.ఈ.ఓకు వివరించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని డి.ఈ.ఓ తెలిపారు.

ఆర్టీసి పార్సిల్లో నిషేదిత గుట్కా బస్తా

విశాలాంధ్ర-పలాస : పలాస ఆర్టీసి పార్సిల్ విభాగంలో బుధవారం నిషేదిత గుట్కా బస్తా రావటం కలకలం రేపింది. పలాస ఆర్టీసి డిపో మేనేజర్ టి. సీతారాంనాయుడు తెలిపిన వివరాల మేరకు విశాఖపట్నం నుంచి 50322935 నెంబర్ తో ఆహార వస్తువులు కింద ఈనెల 25వ తేదిన గాజువాక నుంచి పలాసకు చెందిన కుమార్ పేరు మీద రాజు అనే వ్యక్తి పార్సిల్ బుక్ చేశారని, పలాసకు 26వ తేదీ చేరుకుందని తెలిపారు. పార్శిల్ విభాగంలో గుట్కా వాసన వస్తుండటంతో అధికారుల దృష్టికి తీసుకుని రావటంతో బుధవారం ఉదయం తనిఖీ చేశామని ఆహార వస్తువుల బ్యాగ్ లో నిషేదిత గుట్కా ప్యాకెట్లు సుమారుగా 40కేజీల వరకు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. పార్సిల్ పై ఉన్న ఫోన్ నెంబర్ ప్రకారం కుమార్ అనే వ్యక్తిని సంప్రదించగా ఫోన్ నెంబర్ తనదే అంటూ పేరు మాత్రం తనది కాదంటూ పేర్కొనటంతో సంబందిత బ్యాగ్ ను విశాఖపట్నం తిరిగి పంపించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. నిబందనల ప్రకారం తప్పుడు సమచారం ఇచ్చిన వ్యక్తులపై, సంభందిత పార్శిల్ విభాగ ఉద్యోగస్తులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు.

పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా రైతుభరోసా అడ్వైజరి కమిటి సభ్యులు రామరాజు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వ పశువుల కోసం గ్రామాలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిభిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు మెంబర్, సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజు అన్నారు. బుధవారం మండలం యలమంచిలి గ్రామంలో పశువులు అనారోగ్య బారిన పడుతున్నాయని ఆందోళన చెందుతున్న క్రమంలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 64 తెల్లజాతి పశువులు, 18 దూడలు, 36 గొర్రెలు మరియు మేకలకు చికిత్స నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాడిరైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ముఖ్యంగా సబ్సిడీపై రుణాలు, యంత్రాలు, గడ్డి విత్తనాలు అందజేయటం జరుగుతుందని వీటిని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల ప్రత్యేక అధికారి, సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.లోకనాథం, కురుదు పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య, మండల పశు వైద్య పారా సిబ్బంది, మండల పశుసంవర్ధక శాఖ సహాయకులు, డా. వై ఎస్ ఆర్ పశు సంచార వాహన వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు, పాడి రైతులు, మేకల కాపరులు పాల్గొన్నారు.

టైక్వాండోలో టెక్కలి క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి క్రీడా వికాస కేంద్రం కి చెందిన క్రీడాకారులు టౌన్ హాల్ శ్రీకాకుళం లో జరిగిన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా టైక్వాండో పోటీలలో అండర్ 14 విభాగం లో టెక్కలి ఆర్ సి ఎం స్కూల్ 7వ తరగతి క్రీడాకారిణి తాస్వి కృష్ణ సామి, రవీంద్ర భారతి స్కూల్ కి చెందిన ఎం.తపస్వి, ఎల్.జీతేంద్ర, జడ్పీ హై స్కూల్ సీతపురం చెందిన ఇప్పిలి. కార్తీక్ మరియు అండర్ 17 విభాగం లో స్థానిక ఎస్ వి ఆర్ కె జూనియర్ కాలేజీ కి చెందిన నౌపడ. గణేష్ లు టైక్వాండో పోటిల్లో అత్యోత్తమ ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినందుకు కోచ్ నర్సిపురం. శేఖర్ మరియు అసిస్టెంట్ కోచ్ సురేష్ అభినందనలు తెలియజేసారు.

అదనపు పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్ పట్టణంలో బుధవారం పర్యటించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సురంగి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి పోలింగ్ కేంద్రాల ఏర్పాటును సమీక్షించారు. బ్రాహ్మణవీధి ఒడియా పాఠశాలలో ఉన్న 47,48పోలింగ్ కేంద్రాలను సురంగి రాజా ప్రభ్వు ఉన్నత పాఠశాల ప్రాంగణానికి తరలించారు. దాంతో అక్కడ 32,33,36,47,48 కేంద్రాలు ఏర్పాటు జరిగింది. 6,35,37,120 నెంబరు పోలింగ్ కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 1400మందికి పైబడి ఓటర్లు ఉండటంతో అదనంగా మరో నాలుగు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ అనుమతుల కోసం వేచి చూస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదనపు కేంద్రాలు మంజూరుతో నియోజకవర్గంలో మొత్తం 299పోలింగ్ కేంద్రాలు ఉంటాయని ఆయన అన్నారు. ఆయన వెంట ఈ.ఆర్.ఓ సుమబాల, తహశిల్దార్ ఎస్.గురుప్రసాద్, ఎన్నికల ఉప తహశిల్దార్ శ్రీహరిలు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. విశ్వనాథం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలవగా అక్కడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల బోధకుల కొరతను హెచ్.ఎం. వివరించడంతో విద్యాశాఖాధికారితో మాట్లాడి నియమకాలను పరిశీలిస్తామని చెప్పారు.

ఎల్.హెచ్.ఎం.యస్. సేవలు వినయోగించుకోవాలి : ఎస్పీ జి.ఆర్. రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా పోలీసు యంత్రాంగం అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.యస్. సేవలును జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక కోరారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ బుధవారం ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. ప్రజలు దూర,ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఆ సమయంలో ఇంటికి తాళం వేసుకుని వెళ్లే పరిస్థితిలో ఎల్.హెచ్.ఎం.యస్ ఏపీ పోలీస్ యాప్ లో సదురు ఇంటి చిరునామా వివరాలును ముందస్తుగా తెలియజేస్తే ఎల్.హెచ్.ఎం.యస్ కెమెరాలును అమర్చడం తోపాటు,ఇంటి వద్ద గస్తీ పెంచడం జరుగుతుంది అని తెలిపారు.జిల్లాలో నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.గృహం, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

బాలికకు తక్షణ సాయం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నిర్దేశాలతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పట్టణంలో బుధవారం కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్ ఇతర జిల్లాస్థాయి అధికారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించిన నేపథ్యంలో జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా మండలంలో బాలక్రిష్ణాపురంకు చెందిన 6వ తరగతి విద్యార్థిని బదకల జ్యోతి తీవ్రమైన సొరియాసిస్ వ్యాధితో బాదపడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సహాయాన్ని అర్థించారు. స్పందించిన కలెక్టర్ బాలిక వైద్యానికి యాభై వేల రూపాయల తక్షణ సహాయాన్ని అత్యవసర నిధి నుండి మంజూరు చేసారు. దాంతో పాటు బాలికకు పింఛన్ అందించే చర్యలకు సిఫార్సు చేసారు. జెడ్పీ ఛైయిర్‌పర్సన్ చొరవ పట్ల బాలిక తల్లిదండ్రులు, స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేసారు.

సంతృప్తి స్థాయిలో అర్జీలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదులపై తక్షణ పరిష్కారానికై జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్ అన్నారు. బుధవారం పట్టణంలో ఎమ్పీడిఓ కార్యాలయం ఆవరణలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఎస్ పి రాధికాలతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వినతులు సమర్పించి వారి సమస్యలను వివరించారు. చాలా మంది తమకు ఉండే స్థలాలను కబ్జాకోరులు ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ళకు అవకాశం ఇవ్వకుండా సమస్యల పరిష్కారం జరగాలని అన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పిర్యాదులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని స్థానిక తహశిల్దార్, ఎమ్పీడిఓ తదితర అధికారులకు సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ సత్వరం పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రత్తకన్న గ్రామ పరిధిలో తమకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జియో ట్యాగింగ్ పూర్తి చేసి కూడా పట్టాలు అందివ్వట్లేదని మహిళలు ఫిర్యాదు చేసారు. అరకబద్ర, బిర్లంగి, కొళిగాం, బాలక్రిష్ణాపురం తదతర గ్రామాల సచివాలయాల్లో సిబ్బంది కొరతతో సమస్యలు పరిష్కారం జరగట్లేదని ఎమ్పీపి బోర పుష్ప జిల్లా కలెక్టర్‌కు వివరించి, కొత్తగా నియమకాలు జరిపించాలని కోరారు. అధిక సంఖ్యలో బెంత్తు ఒరియాలు తమ కుల ధృవీకరణ పత్రాల సమస్యలు పరిష్కరం కోరుతూ దరఖాస్తులను అందించారు. పలువురు విద్యుత్, త్రాగునీరు, రహదారుల సమస్యలు తెలియజేస్తూ వినతి పత్రాలను అందించారు. మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి జిలా కలెక్టర్‌ను కలిసి బెల్లుపడ రోడ్డు మార్గంలో కోటేరు బంద చెరువు చుట్టుపక్కల ఆక్రమణలు తొలగించి సర్వే జరిపించాలని, పురపాలక సంఘానికి మంచినీటి సదుపాయం కల్పించే సమగ్ర త్రాగు నీటి పథకం (ఏ.ఐ.ఐ.బి) పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, నేషనల్ హైవే నుండి బెల్లుపడ మీదుగా పట్టణంలోకి వెళ్ళే మార్గంలో భారీ వాహనాలు రాకుండా నిరోధించాల్సివుందని, మున్సిపాలిటీ బెల్లుపడ రెవిన్యూ గ్రామం పాత మణికంఠ థియేటర్ వెనుక భాగంలో ప్రభుత్వ లే అవుట్ ద్వారా ఇచ్చిన స్థలాలకు సంబంధించి కోర్ట్ కేసులు ఉన్నందున ప్రత్యామ్నాయంగా వేరొక స్థలం మంజూరు చేయాలని, పురుషోత్తపురం బృందావన కాలనీలో విద్యుత్ సరఫరా సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. బెల్లుపడ సర్వే నెంబరు 2/1405లో గల బంద చెరువు వైఎస్ఆర్సీపీ నాయకులతో ఆక్రమణకు గురియైయిందని, ఇదే విషయాన్ని చాలా సార్లు స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని చెఱువు ఆక్రమణ విషయంలో చొరవ చూపి ఆక్రమణలు తొలగింపజేసి ఆ చెఱువు గ్రామం కోసం ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, 12,13వార్డులో త్రాగునీరు, స్ట్రీట్ లైట్స్, రోడ్ సౌకర్యాలు మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల్లో విష సర్పాలు ఇతర జంతువులు సంచారం ఎక్కువగా ఉంటుందని తగిన చర్యలు తీసుకోవాలని గతంలో కమీషనర్‌ను కోరామని ఫలితం లేకపోయిందని జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆధ్వర్యంలో 10వార్డ్ ఇన్‌ఛార్జి రోకళ్ల భాస్కరరావు, ఆదినారాయణ, దామోదర్, సతీష్, హేమంత్, ఓం నారాయణ, కేశవ బిసాయి తదితరులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. ధాన్యం అమ్మకాల సమయంలో మిల్లులు అందుబాటులో లేక ఇక్కడి ధాన్యాన్ని కాశీబుగ్గ, నరసన్నపేటలకు కేటాయిస్తుండటంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ-క్రాప్ ఆధారంగా దగ్గర్లో మిల్లులు కేటాయించాలని బిర్లంగి రైతులు కోరారు. బాహుదా నదిలో 28లక్షలతో గ్రోయిన్ నిర్మించి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ బిల్లులు అందలేదని కేశుపురం సర్పంచ్ గుజ్జు డిల్లీరావు కలెక్టర్‌కు తెలిపారు. ఇళ్ళ బిల్లులు, పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం పలువురు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి. మీనాక్షి, జిల్లా విద్యాశాఖధికారి వెంకటేశ్వర రావు, గృహనిర్మాణ సంస్థ పి.డి గణపతి రావు, డ్వామా పి.డి చిట్టి రాజు, జిల్లా పంచాయతీ అధికారి రవి కుమార్, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో పాటు స్థానిక తహసీల్దార్ ఎస్. గురు ప్రసాద్, మండలంలో పలు శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్.ఆర్ జెండర్ టీమ్‌తో సిబ్బంది సమావేశం

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలోని ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా పాలవలస యూనిట్ లో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మరియు చేపానపేట యూనిట్ లో ఉన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి రేవతి పరవేక్షణలో ముఖాముఖి చర్చ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ భాగంలో పనిచేస్తున్న సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఏమైనా పని విషయంలో సమస్యలను అలాగే ఉద్యోగరీత్యా ఎటువంటి సమస్యలు ఉన్నాయో క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ప్రకృతి వ్యవసాయ విభాగంలో మహిళల పాత్ర చాలా ఎక్కువగా ఉందని వారికి తగ్గ గౌరవం మరియు భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. అలాగే వారి యొక్క మనోభావాలను కించపరిచే విధంగా ప్రవర్తించకూడదని సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.పి.ఎం ధనుంజయరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీనాయుడు, చిన్నమ్మడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మునగ నర్సరీ పి.డి చిట్టిబాబు పరిశీలన

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కపాసుకుద్ధి గ్రామంలో మునగ మొక్కలు నర్సరీని పిడి చిట్టిబాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నెలవంక గ్రామంలో సచివాలయం, అమృత సరోవర్ ట్యాంక్ పనులు పరిశీలించి తనిఖీ చేపట్టారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి అమ్మి నాయుడు, ఏపీవో భాస్కరరావు, టెక్నికల్ అసిస్టెంట్ శ్యామ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల చిరకాల వాంఛ నేటితో తీరింది

20 సంవత్సరాల ఆవేదనకు ముగింపు... నేడు పడింది

విశాలాంధ్ర-గార: వేలాది చిరు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఇచ్చిన మాటను మరిచిపోకుండా కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ రెగ్యులర్ చేయడం కోసం చట్ట సవరణ చేస్తూ శాసనసభలో బిల్లును ఆమోదించే విధంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అమెండ్మెంట్ యాక్ట్ 2023 కాంట్రాక్టు ఉద్యోగస్తులలో సంతోషం నింపిందని ఏపీజిసిఇఎఫ్ కో-చైర్మన్ రట్టి శ్యాంసుందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంగా ఒక ప్రకటనను విడుదల చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల రెగ్యులైజేషన్ బిల్లు ఆమోదం పొందడం ద్వారా దాదాపు పదివేల మంది ఉద్యోగస్తులు రెగ్యులర్ కాబోతున్నారని, మెడికల్ అండ్ హెల్త్, విద్యా శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తుల ఆవేదనను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ వారికి చట్ట సవరణ జరగవలసిన ఆవశ్యకతను వివరించడం జరిగిందని గుర్తు చేసారు. ఇంకా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులకు ఈ చట్ట సవరణ అనుకూలంగా వుండడంతో భవిష్యత్ లో వారంతా రెగ్యులర్ అయ్యేవిధంగా సహకారం అందజేస్తామని ప్రకటనలో తెలిపారు.

మహా అన్నదానం

విశాలాంధ్ర-ఆమదాలవలస: గణపతి నవరాత్రి మహోత్సవ సందర్భంగా పట్టణంలోని గేటు వార్డులో మహా అన్నప్రసాదాన్ని భక్తులకు అందించారు. శ్రీ వర సిద్ధి వినాయక కమిటీ గేటు , మరియు యువత ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి అన్న సంతర్పణ బుధవారం చేశారు. మధ్యాహ్నం గణపతి నిమజ్జనా కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత సంస్కృతిక నృత్యాలతో పాటు మహిళల కోలాటం పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ పహారా తో పాటు నిర్వాహకులు కట్టుదట్టమైన ఏర్పాట్లు చేశారు. దీంతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

- కొత్తవలస గ్రామంలో అన్నసంతర్పణ... వినాయక మహోత్సవ సందర్భంగా కొత్తవలస గ్రామంలో గురువారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తవలస బాలల కమిటీ ఆధ్వర్యంలో అంజయ్య రోడ్ లో గడచిన పది రోజులుగా వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామివారికి ప్రతిరోజు పూజలతో పాటు భజన కార్యక్రమం. ప్రసాద వితరణ కార్య క్రమం చేపట్టారు. బుధవారం వినాయక మండపం వద్ద భారీ అన్నదానం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కొత్తవలస పరిసర గ్రామ ప్రజలతో పాటు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామమోహనరావు జనసైని కులు తో పాటు మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహన్ రావు మాజీ ఉపసర్పంచ్ రోణంకి అప్పన్న తులసీరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యార్థుల ప్రతిభ

- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలి
- విద్యాసంస్థల అధినేత జి. వి. స్వామినాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని, సామాజిక బాధ్యతను చదువుకుంటున్నప్పుడే తీసుకోవాలని, అప్పుడే మనం పది మందికి సహాయపడగలమని గాయత్రి విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు అన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం లో జరిగిన జోనల్ స్థాయి కుస్తీ పోటీలలో గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల తృతీయ డిగ్రీ విద్యార్థి శ్యాంప్రసాద్ కు సిల్వర్ మెడల్, శ్రీకాకుళం లో మదర్స్ లవ్ ఫౌండేషన్, ఆదిత్య ఈవెంట్స్, కళింగాంధ్ర ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) పై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రజని, హరిత లు బహుమతులు పొంది, జ్ఞాపిక, ప్రశంస పత్రాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. విజేతలైన విద్యార్థుల ను విద్యాసంస్థల అధినేత జి. వి. స్వామినాయుడు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐ.క్యూ.ఏ.సి డా. మార్తండ కృష్ణ, కే.వి. వి.సత్యనారాయణ, రాజకుమార్, బాలసుందర్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీని గద్దె దింపాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విభజన హామీలు అమలు చేయిస్తామని, కేంద్రం మెడలు వంచి ప్రత్యేక ప్యాకేజీ తీసుకొస్తామని రక రకాల అబద్ధపు ప్రచారాలతో తెలుగు ప్రజలను మోసం చేసి వై.సి.పి అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ అధికారం దక్కించుకుందని తెలుగుదుశం పార్టీ నాయకులు విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పాదయాత్రలో ఇచ్చిన హామీలనే తుంగలో తొక్కిన వ్యక్తిఇ రాష్ట్రంలో ప్రధాన వనరులను సొంతం చేసుకోవడానికి, కూలద్రోయడానికి పెట్టిన శ్రద్ధ ప్రజలపైన రాష్ట్ర అభివృద్ధి పైన నిలుపలేకపోతున్నారని, కక్ష సాధింపే పరమావధిగా రాజ్యాధికారం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరశిస్తూ ఎమ్మేల్యే డాక్టర్ బెందాళం అశోక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన నిరాహార దీక్షలో 15వ రోజున పట్టణ కార్యదర్శి సందిక జానకిరావు, ఆశి ధర్మరాజు, బోర శ్రీను, పైల మోహనరావు, చైతన్య ప్రధాన్, గుజ్జు మహేష్, బచ్చు లోహిదాడ, ఏదురు కుమార్‌లు పాల్గొన్నారు. తమ నాయకుడు బయటకు వచ్చే వరకూ ప్రజా క్షేత్రంలో తమ పోరాటాలు సాగిస్తామని స్పష్టం చేసారు. ప్రజలు మేల్కొవాల్సిన సమయం వచ్చిందని, అధికార పార్టీని గద్దె దింపితేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు. ఆ పార్టీ నాయకులు మోకాళ్ళపై కూర్చుని నిరసన తెలిపి నినాదాలు చేసారు. దీక్షలు చేపట్టిన వారికి కౌన్సిలర్లు కాళ్ళ దిలీప్, పత్రి తవిటయ్య, రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, బి.సి సాధికార సమితి కన్వీనర్ కొండా శంకర్, పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ మహిళా కార్యదర్శి ఆశి లీలారాణి, దక్కత డిల్లీరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్, ఎస్.కోటి, పి. రాజు, ఎస్.వి. రమణ, బెందాళం రమేష్, సుభాష్ రౌళం, కొరాయి ధర్మ, కరగాన క్రిష్ణ, సారథి తదితరులు మద్దత్తుగా నిలిచారు.

మండలంలో వరి చేనుకు పాముపొడ

విశాలాంధ్ర -ఆమదాలవలస: మండలంలో నీటి ఎద్దడి కారణంగా వరి చేను కు తెగుళు ఆశ్రయించా. బుధవారం మండలంలోని దూసి, నిమ్మ తోర్లవాడ, కొరపాం మరియు గరిమెళ్ళ కొత్తవలస గ్రామాలలో వరి పొలాలను వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు పరి వరి చేనుకు పట్టిన తెగుళ్లను పరిశీలించారు. వరిలో పాముపొడ తెగులు, ఆకుముడత మరియు తెల్లదోమ లను గమనించారు. గుర్తించిన తెగుళ్లను బట్టి నివారణ చర్యలకు వాడవలసిన, పిచికారి చేయాల్సిన పురుగు నివారణ మందులను సూచించారు. పాముపొడ తెగులు నివారణకు హెక్సా కొనాక్జొల్ 400 ఎంఎల్, లేదా ప్రొపికోనాజోల్ 200ఎం ఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు. ఆకు ముడత నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరానికి చల్లాలని వివరించారు. తెల్ల దోమ నివా రణకు బుప్రోఫ్ ఫ్యూజన్ 32ఎంఎల్ లేదా అసిఫేట్ -300 గ్రాములు ఒక ఎకరానికి తీసుకోవాలని తెలిపారు. సూచించిన మందులను ఒక ఏకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని రైతులకు వివరించారు. ఆయనతోపాటు ఆయా గ్రామ వి ఏవోలు రైతులు ఉన్నారు.

తెలుకల కమ్యూనిటీ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నిరసన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం శ్రీకాకుళం నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ నందు నియోజకవర్గం తెలుకుల కమ్యూనిటీ రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గండేపల్లి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న 15వ రోజు రిలే నిరహార దీక్షా కార్యక్రమంలో మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి, వాటిని నిరూపించలేక మరికొన్ని కొత్త కేసులు పెడుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో కక్షపూరితంగా వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా ఇరికించిందన్నారు. చంద్రబాబు నిర్దోషిగా క్షేమంగా బయట రావాలని పాదాలమ్మ గుడి దగ్గర కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంపాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అందులో భాగంగానే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని స్పష్టం చేశారు. అక్రమ కేసులు బనాయించి, వాటిని నిరూపించలేక మరికొన్ని కొత్త కేసులు పెడుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా వైకాపా పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం అవసరమన్నారు. అక్రమ కేసులు నిలబడవని, చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మాదారపు వెంకటేష్, టీడీపీ నాయకులు సుధాకర్, వెంకటరామరాజు, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, కలగ జగదీష్, జామి భీమాశంకర్, బుక్కా యుగంధర్, ప్రధాన విజయరాం, కళ్యాణ్ వెంకట్రావు, లొట్టి సూరిబాబు, కవ్వాడి సుశీల, గండేపల్లి భవాని, కవిత, కలగ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కవిటి: ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా జిల్లా స్థాయి లో స్విమ్మింగ్ విభాగానికి ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో (100 మీటర్స్) వారధి ఉపేంద్ర వర్మ,అండర్ 17 విభాగంలో (200 మీటర్స్) జోగి మహేంద్ర, అండర్ 17 విభాగంలో (400 మీటర్స్) వంక జగదీష్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ఫాతిమా బేగం,బడే లోకనాథం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ఎస్ఎం తనూజ, ఉపాధ్యాయులు ఎం.మురళి ప్రకాష్, బెందాలం వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు. మండల కేంద్రమైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో అండర్ 14 బ్యాండ్మింటన్ విభాగంలో ఎన్ తరుణ్ కుమార్,అండర్-17 బండ్మింటన్ విభాగంలో బి.పి. మనికంఠ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పోటీలలో రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపిక పట్ల సర్పంచ్ పూడి లక్ష్మణరావు,ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ చంద్రశేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మల్లేశ్వరరావు,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ జి.ప్రకాష్ రావు,పిడి జి ప్రకాష్, దీణరావు, పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

కాపు సంఘం మద్దతు

విశాలాంధ్ర-గార: కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్య అధ్యక్షతన పాలకొల్లులో బుధవారం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన పార్టీ తరుపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, పిఎసి సభ్యులు చేగొండి సూర్య ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. కాపు సంక్షేమ సేన గ్రామ, మండల,నియోజకవర్గంలో కమిటీలను వేసి సంఘటితం చేయాలని కోరారు. ముఖ్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాబోవు ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకొన్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌కు కాపు సంక్షేమ సేన సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు వెల్లడించారు. దానితో పాటు ఎవరు ముఖ్యమంత్రి అనే విషయంలో రెండు ప్రతిపాదనలు పవన్ కళ్యాణ్ పరిశీలనలోకి తీసుకోవాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు, రాష్ట్ర మహిళా అధ్యక్షులు కరణం కళావతి , ఉత్తరాంధ్ర అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ తోపాటు అన్ని జిల్లాల అధ్యక్షులు అనుబంధ కమిటీల నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన మహిళ అధ్యక్షురాలు కరణం కళావతి మాట్లాడుతూ బిజెపికి ఆర్ఎస్ఎస్ అనే సంస్థ ఎలా పనిచేస్తుందో జనసేనకు కాపు సంక్షేమ సేన అలా పనిచేస్తుందన్నారు. శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి.సుమన్, జిల్లా ఉపాధ్యక్షులు పంతులు జయరాం మాట్లాడుతూ కాపులను సంఘటిత పరిచి జనసేన రాజ్యాధికారం, అభివృద్ధి సాధించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లా అధ్యక్షులు ఇతర కార్యవర్గ సభ్యులు, జనసేన పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు.

సాంఘిక శాస్త్రం సమున్నత సమావేశం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : నేటి విద్యార్థులకు నైతిక విలువలు నేర్పి సామాజిక చైతన్యం తెచ్చి ఆదర్శ పౌరులుగా తయారు చేసే సాంఘిక శాస్త్రం సమున్నతమని సంతబొమ్మాళి స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు అన్నారు. సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బరాటం కామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించిన బాడాన రాజు, ఎం. శ్రీనివాసరావు పాఠశాల నాయకుని గా ఉపాధ్యాయుల లక్షణాలు, సమకాలీన అంశాలు పాఠ్యాంశ బోధన వంటి అంశాలు వివరించారు. ఎస్.రమణ చెప్పిన పాఠ్యాంశ బోధన అందరిని ఆకట్టుకుంది. నాయకత్వం సామర్ధ్యాలు అను అంశం మీద చర్చలో పాల్గొంటూ టి.చందన రావు, ఎస్.సంజీవ రావు, పాపారావు, రామారావులు చక్కని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో, మురళి, బి.రాజు, తవిటి రెడ్డి, జి.శ్రీనివాసరావు,విష్ణు, లోకేష్,అరుణ కుమారి,గిరిజా లక్ష్మి, శివ జ్యోతి, సుజాత,మీనా కుమారి, లక్ష్మణరావు, పార్వతి, దాలప్పన్న మరియు రెండు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమలు నివారణకు మందులు పిచికారీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మేజర్ పంచాయతీ అంట్లువరం గ్రామంలో దోమల మందు పిచికారీ చేశారు. సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో కాలువలులో లార్వా నివారించేందుకు ముందుజాగ్రత్త చర్యగా పిచికారీ చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈమధ్య కాలంలో డెంగ్యూ జ్వరాలు వస్తున్నాయి అని, ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తున్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఎన్ ఎం మేరీ, అంగన్ వాడి కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కబడ్డీ పోటీలో బహుమతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు కబడ్డీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. ఇటీవల జరిగిన మండల స్థాయి కబడ్డీ క్రీడల పోటీల్లో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కబడ్డీ పోటీల్లో పాల్గొని ఏడుగురు విద్యార్థులు గోల్డ్ మెడలను సాధించారు. విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహుమతులు లభించడం పట్ల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

విభిన్న ప్రతిభావంతుల పోటీల్లో వినయ్ కుమార్‌కు బహుమతి

విశాలాంధ్ర -సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ప్రభుత్వ పాఠశాల (విభిన్న ప్రతిభావంతుల పాఠశాల) కు చెందిన విద్యార్థి కె. అభినయ కు జిల్లాస్థాయి పరుగు పందెం పోటీలో బహుమతి లభించింది. శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరిగిన విభిన్న ప్రతిభావంతుల జిల్లాస్థాయి పోటీలో పాల్గొని బహుమతితో పాటు సర్టిఫికెట్ సంపాదించారు. ఈ విద్యార్థి విజయం పట్ల సంతబొమ్మాళి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు, విభిన్న ప్రతిభా వంతుల పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు.